## బీఆర్‌ఎస్‌లోకి పొనుగోడు మాజీ ఎంపీటీసీ

● ఆహ్వానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



వెంకటరమణకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

గరిడేపల్లి, ఏప్రిల్ 13 : మండలంలోని పొనుగోడు గ్రామ మాజీ ఎంపీటీసీ –2 మేళ్లచెర్వు వెంకటరమణ బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఆయనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా నీళ్ల మంత్రి ఉండి కూడా ఎండిన పొలాల దుస్థితి, అరకొరగా చేతికొచ్చిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం, మద్దతు ధర విషయంలో రైతన్నల గోసను తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేక నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, రైతు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రాంసైదులు, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్, నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్, అనంతు తరుణ్‌గౌడ్ తదితరులున్నారు.

## విద్యార్థినికి మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆర్థిక సాయం



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, ఏప్రిల్ 13: మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన విద్యార్థిని బుద్ధ కనకశ్రీకి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అండగా నిలిచారు. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న కనకశ్రీ హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ తుంగతుర్తిలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా రైజ్ ఇండియా ఫౌండేషన్ ఆర్గనైజర్లు చందన, తిరుమల వేణు సహకారంతో మాజీ ఎమ్మెల్యే చేతులమీదుగా ల్యాప్‌టాప్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

● ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మున్న మల్లయ్య

నూతనకల్, ఏప్రిల్ 13: వరంగల్ జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య కోరారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గాడ్డుల లింగరాజు, నాయకులు బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, మూరగుండ్ల సైదులు, బత్తుల విజయ్, ఉప్పుల వీరుయాదవ్, వీరమల్ల యాదగిరి, సంగినేని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం

● మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 13: యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25 రోజుల క్రితమే వరి కోతలు మొదలై నేడు చివరి దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై కావాలనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా రైతులు కష్టపడి పండించిన పంటను మిల్లర్లకు దోచిపెడుతుందని మండిపడ్డారు. రైతులకు మద్దతు ధర రూ.2,320తో పాటు రూ.500 బోనస్ కలిపి మొత్తం రూ.2,820 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ దార్శనికత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించి అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కానీ నేడు ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉస్తెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం

● ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

నేరేడుచర్ల, ఏప్రిల్ 13: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై బీఆర్‌ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## 'సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి'

పాలకవీడు, ఏప్రిల్ 13: హుజూర్‌నగర్ పట్టణంలో సోమవారం జరుగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్‌లోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సన్నాహక సమావేశం ప్రారంభం కానుందని, హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు భూక్యా రవినాయక్, యరెడ్ల సత్యనారాయణరెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, పసుపులేటి సైదులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: హుజూర్‌నగర్‌లోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న బీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

# ఈదురు గాలులు.. వర్ష బీభత్సం

● పలు మండలాల్లో తడిసిన ధాన్యం, విరిగిపడిన చెట్లు

● లేచిన ఇండ్ల పైకప్పులు, కూలిన ప్రహరీలు



చివ్వెంల: కుడకుడ గ్రామంలో లేచిన ఓ ఇంటి పై కప్పు రేకులు, కూలిన ప్రహరీ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13: సూర్యాపేట జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులు, అకాల వర్షం బీభత్సం సృష్టించాయి. దీంతో కోతకు వచ్చిన వరి చేలు నేలకొరిగాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి పోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జిల్లా కేంద్రంలో పలుచోట్ల ఇండ్లపై రేకులు లేచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుడకుడలో చెట్లు విరిగిపడ్డాయి. పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఓ ఇంటిపై భారీ వేపచెట్టు కూలింది.

చివ్వెంల: ఈదురు గాలులు, వర్షానికి సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ గ్రామంలో కట్టా రవి అనే వ్యక్తి ఇంటిపై రేకులు లేచిపోవడంతో పాటు ప్రహరీ కూలింది. అదే సమయంలో గోడ పక్కనే ఉన్న 6 నాటుకోళ్లు మృత్యువాత పడ్డాయి.

ఆత్మకూర్.ఎస్: మండలంలోని నెమ్మికల్‌లో అబ్బోజు అనసూయ అనే మహిళకు చెందిన ఇంటి పై కప్పు లేచి గోడ కూలింది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యం రాశులు తడిసి పోయాయి. మండలంలోని గట్టికల్‌లో రాళ్ల వాన కురిసింది.

నాగారం: మండల కేంద్రం నాగారంతో పాటు వివిధ గ్రామాల్లో వరి చేలు వర్షానికి నేలకొరిగాయి.

తిరుమలగిరి: తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తెచ్చిన పంటలు వర్షానికి తడిసి పోయాయి.



సూర్యాపేట టౌన్: పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఓ ఇంటిపై కూలిన చెట్టు



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మొక్కజొన్న



ఆత్మకూర్.ఎస్: నెమ్మికల్‌లో లేచిన ఓ ఇంటి పైకప్పు

## '21న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ప్లీనరీ'



రాష్ట్ర ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 21న సికింద్రాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ ఫోరం దక్షిణ తెలంగాణ కో–ఆర్డినేటర్ అనంతుల మధు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్లీనరీ విజయవంతం కోసం సాగుతున్న ఉద్యమకారుల చైతన్య బస్సు యాత్ర సూర్యాపేటకు చేరుకోగా ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2 నాటికి ప్రభుత్వం అమలు చేయాలని, లేనిపక్షంలో పోరాటానికి సిద్ధమన్నారు. ప్లీనరీకి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చీమ శ్రీనివాస్, పోరెళ్ల విప్లవ్ కుమార్, పడిదల ప్రసాద్, పంతం యాకయ్య, బాషపంగు సునీల్, ఎండీ.మజహర్, యాతాకుల సునీల్, అంజయ్య, బారీ ఖాన్, దుర్గయ్య, నాగేశ్వర్‌రావు, సురేందర్ రెడ్డి, వీరస్వామి, జ్యోతిరెడ్డి, గగన్‌కుమార్, జానకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15న ఉచిత కంటి వైద్య శిబిరం

గరిడేపల్లి, ఏప్రిల్ 13: మండల పరిధిలోని గారకుంట తండాలో ఈ నెల 15వ తేదీన హెచ్‌ఎన్‌ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు గుగులోతు నరేందర్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం గారకుంటతండాలో వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వెంకట్రావునాయక్, జలంధర్‌నాయక్, బాలునాయక్, జైతురామ్‌నాయక్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నాగారం: సురేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

నాగారం, ఏప్రిల్ 13: మండల కేంద్రానికి చెందిన పోతుగంటి సురేశ్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయనతో పాటు 2010–13లో సూర్యాపేటలోని స్పందన డిగ్రీ కళాశాలలో చదివిన స్నేహితులు రూ.30 వేలు సమీకరించి ఆదివారం సురేశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఆరీఫ్, సందీప్, దేవయ్య, శ్రీనివాస్, శేఖర్, దిలీప్, వీరేశ్, ప్రవీణ్, గణేశ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితురాలికి చేయూత

తిరుమలగిరి: మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన సౌమ్యలత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆమె చికిత్స నిమిత్తం చిన్ననాటి మిత్రులు ఆదివారం రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దయాయాదవ్, వల్లపు శోభన్‌బాబు, కారుపోతుల చిన్న, బాకి ప్రశాంత్, నాయిని సందీప్, ననుబాల బలరాం, పాక అవిలయ్య, బోయిని ఎల్లేశ్, కారుపోతుల మహేశ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి

తిరుమలగిరి, ఏప్రిల్ 13: గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతిచెందిన ఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డేగావత్ రమేశ్‌రాథోడ్(49) ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలారు. గమనించిన తోటి సిబ్బంది సీపీఆర్ చేస్తూ పోలీస్ వాహనంలో స్థానిక దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా, రమేశ్‌రాథోడ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం : ఎంఈఓ

కోదాడ రూరల్, ఏప్రిల్ 13: సేవే లక్ష్యంగా టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్ అన్నారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలోని మేకల అభినవ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో అనంతగిరి, చిలుకూరు ఎంఈఓలు తల్లాడ శ్రీనివాస్, మాగి గురవయ్య, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

గరిడేపల్లి, ఏప్రిల్ 13: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గావ్ చలో–బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు రామినేని అశోక్, సోమయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనర్సయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు టీఎస్ యూటీఎఫ్ కృషి

● ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నన్నెబోయిన సోమయ్య



సూర్యాపేటలో టీఎస్ యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు సోమయ్య



కోదాడలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 13: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి టీఎస్ యూటీఎఫ్ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నన్నెబోయిన సోమయ్య అన్నారు. టీఎస్ యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, నాణ్యమైన విద్య కోసం టీఎస్ యూటీఎఫ్ కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు జె.యాకయ్య, కె.అరుణభారతి, జి.వెంకటయ్య, దరావతు లాలు, డి.శ్రీనివాసచారి, రాంపెల్లి శ్రీను, చింతరెడ్డి వీరారెడ్డి, బండి పాపిరెడ్డి, పులిచింతల కరుణాకర్‌రెడ్డి, ఏలె సీనయ్య, ఎం.దయాకర్, బి.రామ్‌జీ, మేక వంశీ, ఎడ్ల గోపయ్య, కరుణాకర్, రాఘవులు, సైదా పాల్గొన్నారు.

### కోదాడలో..

కోదాడ రూరల్: టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎన్.నాగేశ్వరావు కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జ్యోతి, తల్లాడ శ్రీనివాసరావు, చందా శ్రీనివాసరావు, సనత్‌కుమార్, మోతీలాల్, హమీద్, కిశోర్, శౌరి, శ్రీనివాసచారి, మైసయ్య, బుచ్చయ్య, బాబు, ఆంజనేయులు, సైదులు, సైదిరెడ్డి, విక్రమ్ రెడ్డి, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ : ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13: ప్రజల రక్షణ, శాంతిభద్రతల దృష్ట్యా జిల్లాలో గత కొద్ది రోజులుగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నామని ఎస్పీ కె.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని, అనుమతుల లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలను పాటించకుండా డీజేలు వాడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, వాహనాలు సీజ్ చేస్తామని వివరించారు. ఈ విషయాల్లో యువత అప్రమత్తంగా ఉండాలని, కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాల విషయంలో, విదేశాలకు వెళ్లే సమయంలో ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. కాగా, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ లోడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

## ఘనంగా ఎస్వీ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ప్రిన్సిపాల్ విశ్వనాథంను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 13: జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల మొదటి బ్యాచ్ (1971–74) బీఏ, బీకాం విద్యార్థులు ఆదివారం కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. నాటి ప్రిన్సిపాల్ బి.విశ్వనాథంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీ డిగ్రీ కళాశాలలో మొదటి బ్యాచ్ తమదేనని, ఎన్నో ఏండ్ల తర్వాత అందరూ ఒక్కచోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బ్యాచ్‌లో మొత్తం 35 మంది ఉండగా, 19 మంది హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశులు, పూర్వ విద్యార్థులు ఎన్.బాల్‌రెడ్డి, ఎన్.పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరంగయ్య, కృపాకర్, అమృతారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జానకిరాంరెడ్డి, లింగారెడ్డి, కళావతి రామేశ్వర్‌రెడ్డి, యానాల సుదర్శన్‌రెడ్డి, మారం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## 50 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



స్వర్ణోత్సవ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13: అప్పుడప్పుడూ స్నేహితులంతా ఒక్కచోట కలుసుకుంటే మనసులు తేలికపడుతాయని సాక్షి దినపత్రిక మాజీ ఎడిటర్ వర్దెల్లి మురళి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1973–75 బ్యాచ్ బైపీసీ విద్యార్థులు ఆదివారం కళాశాలలో స్వర్ణోత్సవ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థి వర్దెల్లి మురళి మాట్లాడుతూ అర్ధ శతాబ్దం తర్వాత అందరం ఒక్కచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు ప్రతి సంవత్సరం కలుసుకోవాలని, దీంతో మనసుకు ఎంతో ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ టి.రాంచందర్ రావు, డాక్టర్ జి.మధుసూదన్, పి.శ్యాంసుందర్‌రావు, టి.నర్సింహారావు, జె.అశ్వినికుమార్, టి.శంకర్, టి.అశోక్, పృథ్వీరంజన్ రెడ్డి, కట్కూరి రంగారెడ్డి, గోపాలకృష్ణ, ముల్కా వెంకటరెడ్డి, పిచ్చిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జగన్‌మోహన్, కృపాకర్‌రెడ్డి, సుదర్శన్, యూసుపుద్దీన్, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యకు నివాళి



వనజీవి రామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 13: దివంగత వనజీవి రామయ్యకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రామయ్య తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణ కోసం పాటుపడ్డారని, కోటి మొక్కలు నాటి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బట్టు మధు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, యూసుఫ్, యడవల్లి సత్యనారాయణరెడ్డి, సుంకర క్రాంతికుమార్, శ్రీనివాస్, సుబ్బారావు, జంగయ్య, ఇంజమూరి రాజేశ్, జింకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి'

నాగారం, ఏప్రిల్ 13: భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 16 నెలలు అవుతున్నా పథకాన్ని నేటికీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. సమావేశంలో ఈ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జలియన్ వాలాబాగ్ సంస్మరణ దినోత్సవం



అమరులకు నివాళులర్పిస్తున్న పూర్వ మిత్రమండలి సభ్యులు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 13: పంజాబ్‌లోని జలియన్ వాలా బాగ్(అమృత్‌సర్)గో ఏప్రిల్ 13న జరిగిన అమానుష ఘటనకు గుర్తుగా సూర్యాపేట పూర్వ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళుర్పించారు. కార్యక్రమంలో పూర్వ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, మిత్ర మండలి బాధ్యులు సట్టు వెంకన్న, గుండ్ల కొమురయ్య, వీర్లపాటి వెంకన్న, రామచంద్రయ్య, చంద్రమౌళి, వీరబోయిన భగవాన్, వీరబోయిన ధ్రువకాంత్, సన్నీ విక్రమ్, హేమంత్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్‌కు నివాళి



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 13: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్) వర్ధంతిని పురస్కరించుకొని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి బీపీ మండల్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ధర్మసమాజ్ పార్టీ నేత ఆవిరేండ్ల నాగేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏసుపాదం, చిలకరాజు సైదులు పాల్గొన్నారు.